

చదువుతో పాటు పెద్దల పట్ల వినయంగా
ఉండటం కూడా నేర్చుకోవాలి
- జవహర్‌లాల్ నెహ్రూ


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 74 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (26-12-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS /9642067900


### మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో

# సెమీ క్రిస్మస్ వేడుకలు



**మంగళగిరి, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్ అధ్యక్షత వహించారు. మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ అనగా ఏసుప్రభు పుట్టిన పర్వదినంగా, రాష్ట్ర ప్రజలకు యేసు ప్రభు సుఖశాంతులు, సుభిక్షం ఆశీర్వదించాలని, అధికారులు ప్రజా ప్రతినిధులు అధికార దుర్వినియోగం చేయకుండా ఉండాలని వారికి కూడా ప్రజల పట్ల మంచి భావనతో నడవాలని ఆ ప్రభువు కలగజేయాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలకు, జనసేన సైనికులకు మరొకసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రజలకు నూతన వెలుగును నింపి వారు చేపట్టిన ప్రతి పని విజయంగా ముందుకు నడవాలని, మేము కోరుకుంటున్నాము. పవన్ కళ్యాణ్ ఏదైతే ఆశిస్తున్నారో ఏదైతే రాష్ట్రంలో సంభవించాలని, కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో అది జరగాలని మేము అందరూ ఆశిస్తూన్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో మనస్సు మార్చుకొని నీతి నిజాయితీతో ప్రజలను పరిపాలించాలని కోరుకుంటున్నాము" అని అన్నారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ "మా నాయకుడు ఏదైతే మార్పు రావాలని కోరుకుంటున్నాడో మా పార్టీ ఆవిర్భావం నుండి ఈరోజు వరకు మార్పు తీసుకురావడం జరిగింది. పార్టీ కులాల మతాలకు అతీతంగా

వివరాలు 3 లో ...

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

May you be aglow with love and happiness this New Year.

మిత్రులకు, శ్రేయోభిషులకు, జనసైనికులకు "జనస్వరం" తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు


వాల్మీకులకు అండగా నిలుస్తాం - నాదెండ్ల మనోహర్ 3లో

విద్యార్థుల జీవితాలతో చెలగాటమెద్దు? 4లో

పాడి పరిశ్రమ కు పాడే కడుతున్న సీఎం జగన్ 5లో

దివ్యాంగుల 2016 హక్కుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలి..? 3లో


## సంజీవయ్య స్ఫూర్తిని చాటడమే పవన్ కళ్యాణ్ సంకల్పం

- సంజీవయ్య శతజయంతి సందర్భంగా రూ.కోటి విరాళం ప్రకటించాలి
- రాజకీయ జీవితం అంటే ప్రజల కోసం బతకాలి
- జనసేన పీసీసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



2

## సెంచురి ప్లైవుడ్ పరిశ్రమ తరలింపును ఆపాలి

- సెంచురి ప్లైవుడ్ పరిశ్రమ తరలింపు తక్షణమే ఆపాలి?
- ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్




**ఆత్మకూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లాలో అన్ని రంగాల్లో దశాబ్దాలుగా దగాకు గురవుతున్న మన ఆత్మకూరు ప్రజానీకం మరోసారి దగా కాబడింది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎమ్మెల్యే మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డిచే ఎంతో ఆర్భాటంగా, అట్టహాసంగా శంకుస్థాపన చేయబడిన సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ ఇక్కడి నుండి తరలింపునకు గురై, నిన్నటి రోజున కడప జిల్లా బద్వేలులో సీఎంతో శంకుస్థాపన చేయబడింది. ఈ చర్యతో దశాబ్దాలుగా పదేపదే దగాకు గురి కాబడ్డ మన ఆత్మకూరు ప్రజానీకం మరొకసారి దగాకి గురయ్యారు. సీఎం తన సొంత జిల్లా అయిన బద్వేల్‌లో పరిశ్రమ పెట్టదలచుకుంటే మరొక పరిశ్రమను తీసుకుని వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అంతేకానీ ఇక్కడ ఆర్భాటంగా శంకుస్థాపన చేయబడి ఆత్మకూరు అభివృద్ధి బాట పడుతుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న ఆత్మకూరు ప్రజానీకం నమ్మకాన్ని వమ్ము చేస్తూ, తమకు ఉపాధి దొరుకుతుందని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న యువత ఆశలపై నీళ్లు

3 లో ...

### తిరుపతి నియోజకవర్గ వీరమహిళలు

## ఆత్మీయ సమావేశం




**తిరుపతి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ వీరమహిళా విభాగం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మహిళల కోసం జనసేన పార్టీలో ఝాన్సీ లక్ష్మి భాయి వీరనారిగా పోలుస్తూ ప్రత్యేక స్థానం ఇచ్చారన్నారు. మహిళలు వారి ఆలోచనలు, వారి భావాలను పంచుకోవడం జరిగింది. మహిళలను వెన్నుండి

2 లో ...

# మట్టి మనిషినండి నేను.. నా గోడు వినరండీ..

ఎందరో మహానుభావులు..అందరికీ వందనాలు.. వంద అణాలు కూడా కూడబెట్టుకోలేని నా రైతన్నకు శతకోటి వందనాలు.. ప్రభువులు ప్రభుత్వాలు మారతాయి. నా రైతు బ్రతుకు మారదు. తన కాళ్ళకు పగుళ్ళైతే ఇసుమంతైనా పట్టించుకోని ఆ మట్టిమనిషి తన భూమిలో ఏర్పడిన పగుళ్ళకు గుండె బద్దలై ఆకాశం వైపు చూస్తాడు. తన ఒంట్లో పుండు పుడితే రవ్వంతైనా ఖాతరు చేయని గట్టిమనిషి. తన పంటకు పురుగు పడితే విలవిలలాడిపోతాడు. అంతకన్నా ఏం చేస్తాడు..అప్పుచేసి కొన్న విత్తనాలు నకిలీ, కడుపు మాడ్చి కొన్న పురుగుమందు నకిలీ, సర్కారు వారిచ్చే ఎరువు నకిలీ. ఈ నకిలీ జీవితాలలో తాను బ్రతకలేకున్నాడు.. ఎందుకంటే తాను బ్రతకనేర్చినవాడు కానే కాడు. నలుగురికి వండిన కూడేసేవాడే గానీ, డబ్బును కూడేసేవాడు కాదయ్యా మన రైతన్న. కుటుంబ పోషణ తలకు మించిన భారమని తెలిసి, రెక్కాడితే గానీ డొక్కాడదని తెలిసి, రోజూ కాయ కష్టం లోనే తన సుఖాన్ని వెతుక్కునే మన రైతు. తన భారాన్ని కుటుంబానికి కనబడనీయకుండా తన చిరునవ్వులతో కప్పేస్తాడు. తన శరీరంపై ఏర్పడ్డ గాయాలను మట్టితో కప్పేస్తాడు. సేదతీరే సమయం లేనివాడు రైతన్న. పట్టి మంచం ఎరుగడు, మట్టే తన మంచం, పచ్చగడ్డే పట్టుపరుపు.. పంటచేలో వచ్చే శబ్ధాలే తనకి జోలపాట.. తనకంటూ కోరికలేమున్నాయని, మేడలు మిద్దెలు కట్టాలనుకుండా? కార్లు విమానాల్లో తిరగాలనుకుంటాడా?? సమయానికి ఆకాశం వరుణించి, భూమాత కరుణించాలని కోరుకుంటాడు.. తన చేనుకిచ్చే విలువ తన మేనుకివ్వడు. ఎందరమో గొప్పవాళ్ళమయ్యాం. అందులో మన రైతన్నలు ఎందరున్నారు?? చిన్ననాటి నుండి కష్టపడి పైకొచ్చి స్థిరపడ్డవాళ్ళందరూ ఒక్కసారి ఆలోచించండి? రైతన్నకు ఆ స్థిరత్వం ఏనాటికైనా దక్కుతుందా?? రైతును ఈ శాశ్వత అస్థిరత్వం నుండి కాపాడేదెవరు? పల్లెటూళ్ళే పట్టుకొమ్మలు, రైతే వెన్నెముక.. ఈ నినాదం వచ్చాక ఎన్ని పల్లెలు పట్నాలయ్యాయో, ఎందరు రైతుల వెన్నెముకలు విరిగాయో? రైతే రాజు అని నా దేశం చాటి చెప్పింది.. కానీ, ఆ రాజు నిజానికి దాసుడు.. ఔను మన రైతన్న దాసుడు.. ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్ళకు దాసుకు దళారీల దోపిడీలను చెప్పుకోలేని బలహీనుడు.. ఒకవేళ పెదవి విప్పినా కడుపుకే చురకపడుతుంది..

పంట పండించడం ఒక కళ. కానీ తాను ఇది నా బాధ్యత అనుకుని చెయ్యడు. ఇది నా కర్తవ్యం అనుకుంటాడు. దళారీలు రైతన్నల దగ్గర బేరాలు పెడతారు, వారి చెప్పిన రేటుకు పంటను అమ్మకానికి ఇవ్వడం కుదరదు అని చెప్తే తన సరుకును కొనకుండా బయటే ఉంచేయడమో లేక వచ్చే ఏడు పంట కొనకపోవడమో చేస్తారు..తాత మరి కాస్త బెల్లం చందంగా మొత్తం తీస్కుని మాకేం తెలుసు.. ఇంకా మేము కాబట్టి మీకు సహాయంగా ఉన్నాయ అని అంటారు.. ప్రభుత్వాలు రైతులకిచ్చే మాటలు నీటి మీద రాతలు ఔతున్నాయి. నల్లనయ్య మన్ను తిన్నాక నోరు తెరవగా ఈ బ్రహ్మాండమంతా కనబడుతుంది.నిజానికి చిన్ని కృష్ణుడు మట్టిలోనే సర్వం ఉందని చెప్పదలచాడేమో. అలాంటి మట్టిని నమ్ముకున్న రైతన్నకు మిగిలింది మట్టేనా? విదేశీ వ్యాపారులు కూడా మన దేశంలో ఎన్నో వ్యాపారాలు చేసి ధనవంతులయ్యారు.. ఇక్కడున్న మన రైతన్న ఇంకా రోజు ఎలా గడుస్తుందా అని ఆలోచిస్తున్నాడు. మన తిండిని పండించే రైతన్న ఏనాడైనా మూడుపూటలా తినగలుగుతున్నాడా? స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళైనా ఈ మట్టిననిషిని పట్టించుకున్నదెవరు?

తనకంటూ తగు సమయాన్ని కేటాయించుకోలేని దురదృష్టవంతుడు రైతన్న..నిత్యమూ ఎండలో ఎండినా, వానలో తడిసినా తన పాదాలకు ముళ్ళు ఎన్ని గుచ్చుకున్నా, కోత కోసేటపుడు చేతులకు ఎన్ని గాయాలైనా, ఇవన్నీ తనకు చాలా చిన్నవి. ఎందుకంటే తను పంట అనే తపస్సు చేస్తున్న యోగి పుంగవుడు. ఈ మట్టిమనిషి విలాసాల కులాసాలు ఎరుగడు. కళాశాలకు వెళ్ళిన వాడు కాదు. చదువు రాదని తనని తాను తిట్టుకుంటాడు. తన బిడ్డలకైనా చదువులు అబ్బాలని తాపత్రయపడే మనిషి..



పొలాల నన్నీ, హలాల దున్నీ, ఇలాతలంలో హేమం పిండగ, జగానికంతా సౌఖ్యం నిండగ అని మహానుభావుడు శ్రీశ్రీ గారు చెప్పిన కవితలను గొప్పగా చెప్పుకోవడమే గానీ, ఈ ధరిత్రిని పాదాలతో తాకి చాలా ఏళ్ళైంది.. మట్టి పాదానికి తాకితే అదేదో పాపమన్నట్టుగా, మట్టికి మన పాదానికి ఉన్న బంధాన్ని చెప్పులు ఏనాడో కప్పేశాయి.. అప్పుడే పుట్టిన శిశువు పాదాలను తల్లి ముద్దాడినట్టు, తన పాదాలను నిత్యం ముద్దాడుతుంది ఈ పుడమి తల్లి అని రైతన్నలు చెప్తారు. మనిషి నక్షత్ర మండలాలకు ప్రయాణం చేస్తున్నాడు, చంద్రమండలంలో భూములు ఇప్పుడే కొంటున్నాడు. కానీ, తాను నిలబడ్డ ప్రాంతంలో ఒకప్పుడు పంట సిరులు పండాయని, అది ఓ రైతన్న రెక్కల కష్టమని తెలుసుకోలేకపోతున్నాడు.

అయ్యా తాను అలా లేకపోతే మీ కడుపు నిండదని తెలుసుకోండి. నాటి మోతుబరుల దగ్గర నుంచి నేటి దళారుల వరకు ప్రతి ఒక్కరూ రైతు కష్టం మీద పైకొచ్చినవారే. అందుకే మన దేశంలో వైద్యుల పిల్లలు వైద్యులు, ఏ అర్హతా లేకపోయినా నాయకుల పిల్లలునాయకులు అవ్వాలనుకుంటున్నారు గానీ, రైతు బిడ్డలు రైతులుగా మారాలనుకోవడం లేదు. ఇందుకు చాలా కారణాలున్నాయి. వాటిని అధిగమించాలి రైతు అంటే చాల మందికి చులకన, వ్యవసాయం చేస్తున్నాను అంటే ఏ పనీ చేయడు అనే ముద్ర పడుతుందేమో అన్న భావన నేటి సమాజంలో బలంగా ఉంది. ఆ భావాన్ని సమూలంగా నాశనం చెయ్యాలి. వర్షాధార పంటలకు సరైన సమయంలో నీరందదు అనుకుంటారు. ప్రతి అర్హత గల రైతుకు మోటారు వేయిస్తామని ప్రభుత్వాలు చెప్తున్నాయి. అవి తప్ప అన్యమైనవి ప్రచారం చేస్తున్నాయి. రైతులకు అవగాహన సదస్సులు ఏర్పరచి, వారిలో ధైర్యాన్ని చైతన్యాన్ని తీసుకురావాలి.

వ్యవసాయం మన పెద్ద చదువులలో పాఠ్యాంశాలుగా ఉన్నాయని ఎందరికి తెలుసు.. రైతు బిడ్డలను ఈ దిశగా నడిపే ప్రయత్నం చేయాలి. రైతుగా బ్రతకడం ఒక అదృష్టమని జనసేనాని పవన్ కళ్యాణ్ వంటి నాయకులు పాలేకర్ విధానాలను తెలుగు నేలకు పరిచయం చేసారు. ఆయన రైతుగా ఉంటూ ఎందరికో ఆదర్శంగా నిలిచారు. జైకిసాన్ అంటూ ఎలుగెత్తారు. ఈ తరం యువత అపోహలను వీడి వ్యవసాయానికి గట్టి పునాది వేయాలి. ద

మట్టి మనిషే గట్టి మనిషి అని నిరూపిం చాలి. మహాభారతంలో బలరాముని ఆయుధం నాగలి గా చెప్పబడింది.ద్వాపరయుగంలో స్వయంగా వ్యవసాయం చేయడం గొప్ప పనిగా భావించేవారు. యుగాలు మారినా భారతదేశంలో భూమాత పంట సిరులు కురిపించింది. పుట్టిన నాటి నుండి కడుపు నింపుకోవడమే గానీ దాచుకోవడం తెలియని అమాయకుడు మన రైతన్న.

లాక్ డౌన్ సమయంలో ఇంచుమించుగా అందరూ "వర్క్

## ఎడిటోరియల్

ఫ్రమ్ హోమ్" అని ఇంట వద్ద ఉంటూనే జాగ్రత్తగా సంపాదించుకున్నారు.వ్యాపారస్తులందరూ ఆన్ లైన్ బాట పట్టారు.సంపాదనా మార్గం పసిగట్టారు. మరి మన రైతన్నకు ఏదీ వర్క్ ఫ్రమ్ హోమ్. తను భూమికి పోకుంటే తనపైన అలుగుతుంది. అలుపన్నది లేకుండా కష్టపడితేనే పెట్టిన పెట్టుబడి కన్నా కొంతైనా లాభం ఉండేది. గుడికి వెళ్ళిన ఎవరైనా దేవుడా రైతు బాగుండాలి, అతనికి పంటలు బాగా పండాలి, వర్షాలు సమయానికి కురవాలి అని ఏనాడైనా కోరుకున్నారా? ఒకవేళ లేకపోతే ఇకనుంచి రైతు గురించి కూడా కోరుకోండి.

మకుటాలు లేని మహారాజు లైన రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది. తనకు చదువు లేకపో వచ్చు, కానీ తనకు చేతిలో మంచి విద్య ఉంది. బీడు భూమిలో కూడా బంగారం పండించేంత విద్య ఉంది. విద్యయే యశస్సు, భోగకరి అని ఓ మహాకవి అన్నాడు. ఆ విషయం లో రైతుకు యశస్సూ లేదు, భోగవిలా సాలకు సమయమూ లేదు. తెలంగాణ గడ్డపై గద్దరన్న, అందెశ్రీ, సిక్కో లు సింగడు వంగపండు వంటి వారు రైతుల గూర్చి వారి సాహిత్యం ద్వారా ప్రజల్లో చైతన్యం కొంత చైతన్యం తీసుకొచ్చారు. గుహుడిని గుండె ల్లో పెట్టుకున్న రాముడిగానో, కుచేలుని వెతలు రూపు మాపిన శ్రీకృష్ణుని గానో వచ్చి రైతుల కష్టాలను తెలగించగలిగితే ఎంత బాగుంటుంది. ఈ కరోనా విపత్తును రైతన్న ఎదుర్కొని, సంపూర్ణ పూర్వ మానవుని గా మారాలని ఆకాంక్షిస్తున్నా.గుడిలో ఏముందీ, బడిలో ఏముందీ అని ఆ రెండిటి గొప్పతనాన్నీ ఓ గేయ రచయిత చక్కని పాటగా మలిచాడు. నారు మడిలో ఏమున్నదీ కూడా తెలుసుకుంటే మన కిరీటంలేని కిసాను రాజుల గురించి కూడా తెలుస్తుంది.

" మకుటం లేని మహారాజైన మన రైతన్న ధరణీరథమును అధిరోహించి ఈ విశ్వాన్నే ఏలుతున్న నారాయణడి పదుకుండవ అవతారం "

కుడి నుండి ఎడమకు, ఎడమ నుండి కుడికి ఎటునుండి చదివినా ఒకే అక్షరమాల గల వికటకవి తరహా పద్యం మన రైతన్నలకు అంకితమిస్తున్నా..

//పైరూ చేలేలనే గమన తపన పతనమగ నేల లేచే రూపై//
//నగుమోము కనక నీవే నవ్వినవేనీ, కనకము మోగున??//
//నాపయు చేనే గనేవా పండిగడింప వానేగ, నేచేయు పనా??//
//దయచేయ దరిచేరి హలమే ధరణీరథ మేల హరిచేరిదయచేయద??//

**భావము :**

**మొదటి పాదం :** పైరు చేను ఎందుకో నాలో అలజడిని, తపనను పోగొట్టడానికి అన్నట్టు, నేలే పైకి లేచిందా అన్నట్టుగా ఉంది

**రెండవ పాదం :** మా మొహములలో నవ్వు కనింపించటం లేదని నువ్వు నవ్వుతున్నావేమో.. కంచు మోగినట్లు కనకము మోగదు కదా

**మూడవ పాదం :** నాపచేనయినా చూచినా, పంట పండి నీకు లాభం చేకూర్చేది వానే కానీ నీవూ నేనూ చేయగలమా

**నాల్గవపాదం :** నాగలి వచ్చీ రాగానే ఈ భూమిని చీల్చి పంటకు సాయం చేస్తుంది.. అది స్వయంగా శ్రీకృష్ణుని చేరి వచ్చింది..

**" రైతును కాపాడుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం.."**

జనస్వరం ద్వారా జనసర్వానికి రైతన్న విలువ తెలియజేయాలని నా ఈ చిన్న ప్రయత్నం.

WRITTEN BY
ఓ సత్యకాలపు కవి
ట్విట్టర్ ఐడి : @Mssatyasai

## సంజీవయ్య స్ఫూర్తిని చాటడమే పవన్ కళ్యాణ్ సంకల్పం

(మొదటిపేజీ తరువాయి)

**కర్నూలు, (జనస్వరం) :** దామోదరం సంజీవయ్య స్ఫూర్తి ని ముందుకు తీసుకువెళ్లాలన్నదే జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని సంకల్పమని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం ఆయన కర్నూలు జిల్లాలో పర్యటించారు. ముందుగా కల్లూరు మండల పరి ధిలోని పెద్ద పాడు గ్రామంలోగల దామోదరం సంజీవయ్య స్వగృహాన్ని సందర్శించారు. అనంతరం మాట్లా డుతూ సంజీవయ్య శతజయంతి సందర్భంగా పవన్ కల్యాణ్ రూ.కోటి విరాళం ప్రకటించాలని కోరారు. రాజకీయాల్లో నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని సూచించారు. సంజీవయ్య లాంటి నాయకుల త్యాగ ఫలితంగానే మనం తలెత్తుకుని తిరుగుతున్నామని గుర్తు చేశారు.

## తిరుపతి నియోజకవర్గ వీరమహిళలు ఆత్మీయ సమావేశం?

(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సహిస్తే వారు సాధించలేని విజయాలు ఏవి వుండవని తెలియజేశారు. ఈ సృష్టికర్థ అయినటువంటి మాతృ మూర్తిని గౌరవించేలా సమాజంలో వ్యక్తుల దోరణిలో మారాలని తెలియజేశారు. మహిళలందరూ జనసేనపార్టీ బలోపేతానికి కృషిచేయాలని, అలాగే పార్టీలో మహిళలకు తగు గౌరవం, సముచిత ప్రాధాన్యత లభిస్తుందని తెలియజేశారు. అకేపాటి సుభాషిణి, కీర్తన, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎచ్చర్ల జనసేన క్రికెట్ జట్టుకు టీషర్టులు పంపిణీ



**ఎచ్చర్ల, (జనస్వరం) :** సిక్కోలు జనసేన క్రికెట్ టొర్నమెంట్లో భాగంగా విజయపథంలో దూసుకుపోతున్న ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన టీంకి తమ వంతు మద్దతుగా ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకురాలు కాంతి శ్రీ టీషర్టులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకురాలు కాంతిశ్రీ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ఫైనల్స్ వరకు వెళ్లి విజయం సాధించాలని కోరుకుంటూ రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.

# వాల్మీకులకు అండగా నిలుస్తాం



### జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

అనంతపురం, (జనస్వరం) : ఒకే రాష్ట్రంలో రెండు రిజర్వేషన్లు ఎదుర్కొంటున్న వాల్మీకి బోయల స్థితిగతుల గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి స్పష్టమైన అవగాహన ఉంది. త్వరలోనే వాల్మీకుల సమస్యల పరిష్కారానికి వారి అభ్యున్నతికి ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో మీ ముందుకు వస్తామని తనను కలిసిన వాల్మీకి బోయ సంఘాల నాయకులకు జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు. అనంత జిల్లా పర్యటనలో ఉన్న ఆయనను బుధవారం వాల్మీకి ఉద్యోగుల సంఘం, వాల్మీకి సేవాదళ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ సానుకూలంగా స్పందిస్తూ బోయలు వాల్మీకులు తరాలు మారినా పాలకులు మారిన వారి స్థితిగతులు మాత్రం మారడం లేదన్నారు. వారు విద్య, వైద్య ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందాలంటే జనసేనతోనే సాధ్యం అవుతుందన్నారు. ఇప్పటికే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వాల్మీకుల సమస్యలపై అధ్యయనం చేశారు. జనవరిలో మరోసారి వాల్మీకి కుల పెద్దలతో సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణతో మీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అక్కులప్ప వాల్మీకి సేవాదళం రాష్ట్ర నాయకులు కొండపల్లి అక్కులప్ప, లోకేష్ గోపాల్, భాగ్యరాజ్, కదిరప్ప, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జయమ్మ, శేషాద్రి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ

ఉండవల్లి, (జనస్వరం) : ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండి తెల్లవారుజామున పనిచేసుకునే శానిటేషన్ కార్మికులు చలితో వణికిపోతూ ఇబ్బంది పడటం జనసేన నాయకులు గమనించి శానిటేషన్ కార్మికులను చలి నుండి కాపాడటం కోసం తమవంతు కర్తవ్యంగా భావించి గుంటూరు జిల్లా రాజధాని ప్రాంతమైన ఉండవల్లి గ్రామంలో కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుకూలంగా జనసేన నాయకత్వం ఉండవల్లిలో పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని దుప్పట్లు పంపిణీ చేయడం చాలా అభినందించే విషయమని, వారికి జనసేన పార్టీ తరుపున కృతజ్ఞతలు చెపుతూ రాబోయే రోజుల్లో అందరికి జనసేన పార్టీ అండగా ఉండి, ఆదుకుంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ మరియు జనసేన చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ కార్యదర్శి బేతపూడి విజయశేఖర్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, తాడేపల్లి మండలం అధ్యక్షులు దాసరి శివ నాగేంద్ర, తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు సామల నాగేశ్వరరావు, ఉండవల్లి గ్రామం నాయకులు కోటేష్ బాబు, జనసైనికులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల 2016 హక్కుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలి..?

### జనసేన నాయకులు గోగన ఆదిశేషు

బాపట్ల, (జనస్వరం) : గుంటూరు జిల్లా, బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ దివ్యాంగుల 2016 హక్కుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే ఉన్న దివ్యాంగుల అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు, పెద్ద వారందరూ కూడా మానవ హక్కుల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల 2016 హక్కుల చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, అలాగే రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల అందరికి పది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. పైన ఉన్న ఈ రెండు అంశాల మీద వెంటనే స్పందించాలని సీఎం వైఎస్ జగన్‌ని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘాల నాయకులు కంది వెంకటరెడ్డి, దేవి రెడ్డి శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




(మొదటి పేజీ తరువాయి)

### మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో
## సెమీ క్రిస్మస్ వేడుకలు

మేము అందరూ ఒకటే" అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి సయ్యద్ కమల్ మాట్లాడుతూ "ఏసుప్రభు దైవజనులు తనను ఎంత ఇబ్బంది పెట్టినా, ఎంత చిత్రం హింస చేసిన ఎప్పుడు కోపం గాని వారిపట్ల ఎప్పుడు ప్రేమ హృదయం చూపించే గొప్ప వ్యక్తి ఏసు ప్రభు" అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని క్రిస్మస్ ముఖ్య ఉద్దేశాన్ని జన సేన పార్టీ కార్యదర్శి బేతపూడి విజయ్ మాట్లా డుతూ "ఈ డిజైనర్ బ్యానర్ చేసిన వ్యక్తి ఒక మాట అన్నాడు. ఈ బ్యానర్‌లో ఉన్న వ్యక్తి ఏసు ప్రభువా పవన్ కళ్యాణ్ అన్నారు. ఆ మాట విన గానే నాకు మాత్రం ఒక్కసారిగా రోమాలు పొడుచుకొన్న ఈ దారితప్పిన గొర్రె పిల్లను వేటగాడు నుండి కాపాడినట్లు ప్రభువు, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలను కూడా ఒక దిశ నిర్దేశితో పవన్ కళ్యాణ్ దారిలో నడపాలని కోరుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడూ ఒక మాట చెబుతూ ఉంటారు నా దగ్గర ధనం లేదు, అధికార బలం లేదు, కానీ గుండె ధైర్యం ఉంది. ఆ గుండె ధైర్యంతోనే నేను ముందుకు వెళ్తానసే ఒక స్ఫూర్తితో నేను కూడా నడవటం జరుగుతుంది. ఆ ప్రభువు దీవెనలు పవన్ కళ్యాణ్‌కి, జనసేన నాయకులకు జనసేన పార్టీ శ్రేణులకు ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా పాస్టర్ సత్య ప్రకాష్, జనసేన నాయకులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ చేనేత వికాస విభాగం నుంచి చైర్మన్ చల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ కమాల్, జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ గౌతమ్ రాజ్ పాకనాటి, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, గుంటూరు జిల్లా కార్యవర్గం, కృష్ణా జిల్లా కార్యవర్గం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### సెంచురి ప్లైవుడ్ పరిశ్రమ తరలింపును ఆపాలి

చల్లి, ఈ ప్రాంత అభివృద్ధిని సమాధి చేస్తూ ఈ పరిశ్రమను బద్వేలు తరలించడం ఎంతో శోచనీయం. 1600 కోట్ల రూపాయల పెట్టుబడులు, 2500లపై చిలుకు ప్రత్యక్ష ఉద్యోగాలు, ఐదు వేల పైచిలుకు పరోక్ష ఉద్యోగాలు, జామా యిల్ రైతులకు ఎంతో ఉపయోగకరమైన ఈ పరిశ్రమ వస్తుందని, దీంతో పాటు అనుబంధ పరిశ్రమలు అనేకం వస్తాయని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న ప్రజానీకానికి ప్రభుత్వం ఖచ్చితంగా సమాధానం చెప్పి తీరాలి. పంచభక్ష పరమాన్నాలతో వడ్డించి తీరా తినే సమయానికి విస్తరణ లాగేసినట్లు ప్రభుత్వం వ్యవహరించడం ఎంతో దారుణం. కడప జిల్లా ముఖ్యమంత్రి సొంత జిల్లా కానీ నెల్లూరు జిల్లా కడప జిల్లా కన్నా మిన్నగా వైసీపీని ఎంతో ఆదరించింది. అయినప్పటికీ నెల్లూరు జిల్లాలో అత్యంత వెనకబడ్డ దశాబ్దాలుగా దగాకు గురి కాబడ్డ, ఆత్మకూరు నియోజకవర్గానికి ఇంతటి అన్యాయం చేయడం అత్యంత దారుణమైన విషయం. గతంలో ఇక్కడ శంకుస్థాపన చేయబడి భూ సేకరణతో సహా, మౌలిక సదుపాయాలు కల్పించబడ్డ ఈ పరిశ్రమను ఇక్కడే నెలకొల్పాలని లేనిపక్షంలో దశాబ్దాలుగా దగాపడ్డ ఆత్మకూరు ప్రజల గొంతుకై జనసేన పార్టీ పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధిని కాంక్షించే అన్ని రాజకీయపక్షాలను కలుపుకొని జనసేనపార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

## జనసేన పార్టీలోకి వైసీపీ నాయకులు

మచిలీపట్నం, (జనస్వరం) : మచిలీపట్నం, జనసేన పార్టీ కృష్ణా జిల్లా పార్టీ కార్యాలయంలో కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండల అధికార వైసీపీ నాయకులు వీరంకి వెంకయ్య, ఉతుకూరు గ్రామ సర్పంచ్ సుదా బత్తుల శ్రీనివాసరావు, మిరియాల రవితేజ, పుప్పాల సాంబశివరావు, ముత్యాల మణికంఠ జనసేనపార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ నాయకత్వం నచ్చి జనసేన పార్టీలో చేరారు. కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు దూసనపుడి బ్రహ్మాజీ, మోతేపల్లి హనుమ, పోకుల కృష్ణ, అంబుల భరత్, వాలిశెట్టి బాబీ, పాల్గొన్నారు.



## ఒంగోలులో జనసేనపార్టీ తరపున క్రిస్మస్ వేడుకలు

### చర్చికు 80 కుర్చీల వితరణ

ఒంగోలు (జనస్వరం) : ఒంగోలు నియోజకవర్గంలోని ముక్తినూతలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి రాయపాటి అరుణ అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. జనసేన పార్టీ తరుపున రెండు చర్చిలకి 80కుర్చీలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరు అయిన జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ జనసేనపార్టీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరగడం ఆనందంగా ఉందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలలో మతాల ప్రస్తావన లేని రాజకీయం గురించి వివరిస్తూ మనందరం కలిసి కట్టుగా ఉండాలని సూచించారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇవాళ ఈ కార్యక్రమానికి ముస్లిం అయిన రియాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల మరింత శోభాయానంగా మారిందని, జనసేనపార్టీలో మతాల బేధన ఉండదని చాటి చెప్పారన్నారు. యేసు క్రీస్తు ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, కరోనా నుంచి కోలుకున్నాక ఈ ఒమిక్రాన్ వైరస్ నుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాదు, ఒంగోలు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, ముత్యాల కళ్యాణ్, రాయని రమేష్, జనసేన నాయకులు పిల్లి రాజేష్, సుబ్బారావు మేడిశెట్టి, పోకల నరేంద్ర, మాల్యాద్రి నాయుడు, షేక్ సుభాని, బ్రహ్మ నాయుడు, వీరమహిళలు ప్రమీల, ఆకుపాటి ఉష, నూకల శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమెందుకు?

## అనంతపురం జిల్లా జనసేనపార్టీ నాయకులు

**అనంతపురం, (జనస్వరం) :** విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడే విధంగా ఎస్ఎస్‌బీఎన్ విద్యా సంస్థల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని జనసేన నాయకులు మండిపడ్డారు. మంగళవారం ఎస్ఎస్‌బీఎన్ విద్యార్థులకు మద్దతుగా జనసేన ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయ రామిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎస్‌బీఎన్ కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించే ప్రసక్తే లేదన్నారు.

వేలాది మంది విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేసిన ఈ కళాశాల కరవు జిల్లా విద్యార్థులకు కల్ప తరువు అన్నారు. చదువుల తల్లి లాంటి ఈ కళాశాలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్న కళాశాల యాజమాన్య దుందుడుకు చర్యలకు విద్యార్థులతో కలిసి జనసేన



కళ్లెం వేస్తుంద న్నారు. అవసరమైతే జనసేనాని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఇంతలో అక్కడికి చేరుకున్న పోలీసులకు జనసేన నాయ కుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు జనసేన నాయకులు జయ రామి రెడ్డి, అంకె ఈశ్వరయ్య, లీగల్ సెల్ అధ్యక్షులు జీ. మురళీ క్రిష్ణ, చరణ్ తేజ్, ఎంవి శ్రీనివాసులు తదితర నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీ కత్తుపై వారిని విడుదల చేశారు.

## విశాఖ మున్సిపల్ కార్యాలయంలో జనసేనపార్టీ ఫ్లోర్ లీడర్ కార్యాలయం ప్రారంభించిన జనసేన నాయకులు



**విశాఖపట్నం, (జనస్వరం) :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ కార్యాలయం నగర మేయర్ గొల్లగాని హరి వెంకటకుమారి, జనసేన పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ తమ్మిరెడ్డి శివశంకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికీ అతిథులుగా రాష్ట్ర పి.ఎ.సి సభ్యులు, గాజువాక నియోజకవర్గ ఇంఛార్జ్ కోన తాతారావు, డిప్యూటీ మేయర్లు, భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ్ పంచకర్ల సందీప్, అనకాపల్లి ఇంచార్జ్ "పరుచూరి భాస్కరరావు విచ్చేసారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులు ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియామకమైన భీశెట్టి. వసంతి లక్ష్మిని, దల్లీ గోవింద్ రెడ్డిని హృదయపూర్వకంగా అభినందిస్తూ మరింత ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వన్నెంరెడ్డి సతీష్ కుమార్, శివప్రసాద్ రెడ్డి, పిల్ల రామకృష్ణ, అంగ ప్రశాంతి, మోగ శ్రీనివాసరావు, ఏరిపిల్లి నూకరాజు, తెలుగు అర్జున, తెలుగు లక్ష్మీ, గుంటూరు మూర్తి, కరణం కళావతి, లక్ష్మీ, సురేష్, జనసేన వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఒంగోలు జనసేనపార్టీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఒంగోలు, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాలు మేరకు ఒంగోలు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయిబాబా అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకర సాయిబాబా మాట్లాడుతూ యేసు ప్రభువుని దీవెనలతో ప్రజలందరూ కరోనా నుండి బయటపడి సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ప్రకాశం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి అరుణ రాయపాటి, జనసేన నాయకులు ఆంజనేయులు వల్లంశెట్టి, పిల్లి రాజేష్, అరవింద్ బాబు ముత్యాల, కంకట సురేష్, సురే ఏడుకొండలు, చన్నంశెట్టి మురళి, మేడిశెట్టి సుబ్బారావు, ముత్యాల సురేష్, నరేంద్ర పోకల, భూపతి రమేష్, మాల్యాద్రి నాయుడు, ఈదుపల్లి నాగరాజు, జనసేన వీర మహిళలు ప్రమీల, కోమలి, ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**విజయవాడ, (జనస్వరం) :** 40వ డివిజన్‌లో జనసేన కార్పొరేట్ అభ్యర్థి షేక్ గాయసుద్దిన్ (ఐజా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకలకు నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 300 మందికి 14 రకాలతో కూడిన నిత్య వసర సరు కుల క్రిస్మస్ కానుక కిట్ పంపిణీ చేయడం జరిగింది, షేలిము రాజు పాస్టర్‌చే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మహేష్ మాట్లాడుతూ క్రైస్తవం అంటే ఒక మతం కాదని సన్మార్గంలో నడిచే ఒక జీవన విధా నమని, క్రీస్తు పాప ప్రక్షాళన చేయడానికి తన రక్తాన్ని చిందించిన గొప్ప దేవుడని, క్రీస్తు దీవెనలతో అందరు సుఖ సంతోషం లతో ఆయురారోగ్యములతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ గాయసుద్దిన్ (ఐజా) ఒక ముస్లిం సోదరుడు అయిన మీలో ఒకడిగా మెలుగుతున్నడని, కష్ట సుఖాల్లో తోడు ఉంటున్నాడని, క్రీస్తు దీవెనలతో పాటు మీ దీవెనలు కూడా అతనిపై ఉండాలన్నారు. మున్నాభాయ్, నూకరాజు, బావి శెట్టి శ్రీను, ఐజ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మిమ్స్ ఆసుపత్రి ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

### విజయనగరం జనసేన నాయకులు డిమాండ్



విజయనగరం, (జనస్వరం) : విజయనగరం జిల్లాలో మిమ్స్ హాస్పిటల్ నుండి తొలగించిన ఉద్యోగస్తులను విధుల్లోకి తీసుకోవాలని, సీఐటీయూ ఆధ్వర్యంలో మిమ్స్ (హాస్పిటల్) ఎంప్లాయిస్ యూనియన్ అండ్ వర్కర్స్ యూనియన్ చేస్తున్న దీక్షకు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో పాటు జనసేన పార్టీ కూడా మద్దతు తెలిపింది. నెలిమర్ల, గరివిడి, విజయనగరం నుండి అధిక సంఖ్యలో జనసేన పార్టీ నుండి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ మిమ్స్ యాజమాన్యం తొలగించింది. పదిహేనుమందైనా వారి వెనుకనున్న కుటుంబాలు దృష్టిలో ఉంచుకొని వారి పొట్టమీద కొట్టకుండా వారికి న్యాయం జరిగేలా చూడాలని, అలాగే స్థానిక నెలిమేర్ల శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు కూడా చొరవతీసుకొని బాధితులకు మళ్ళీ యాజమాన్యం విధుల్లోకి తీసుకొనేటట్లు చేయాలని కోరారు. అలాగే వారికి న్యాయం జరిగే వరకు సీఐటీయూ, మిమ్స్ వర్కర్స్ యూనియన్ చేసే పోరాటంలో జనసేనపార్టీ తప్పకుండా భాగస్వామ్యం అవుతుందన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన గోరంట్ల జనసైనికులు

**గోరంట్ల, (జనస్వరం) :** అనంతపురం జిల్లా, పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల పట్టణంలోని 4వవార్డుకు చెందిన నౌషాద్, అఖిల దంపతులకు చెందిన కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృత్యువాతపడ్డాడు. ఈ సమాచారం తెలుసుకున్న మండల జనసేన శాఖ ఆధ్వర్య0లో జిల్లా కార్యదర్శి సురేష్ తన వంతు ఆ కుటుంబానికి సాయం అందించడానికి ముందుకు వచ్చాడు. అనుకున్నదే తడువుగా జిల్లా కార్యదర్శి సురేష్, మండల నాయకులు వెంకటేష్, బండారు మల్లికార్జున, పావుతోట వెంకటేష్, అనిల్‌కుమార్, నరేష్, గంగరాజుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబం వద్దకు చేరుకుని కుటుంబసభ్యులకు 5 వేల రూపాయల నగదు అందచేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో సైతం తమవంతు బాధ్యతగా అండగా వుంటామని ఆ కుటుంబానికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**రైల్వేకోడూరు, (జనస్వరం) :** కడపజిల్లా రైల్వేకోడూరు నియోజక వర్గం పుల్లంపేట మండలం రెడ్డిపల్లే గ్రామంలో ఉండే జనసైనికుడు పుల్లయగారి గణేష్ భార్య లలితకు బ్రెయిన్ స్ట్రోక్ రావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు ఆ కుటుంబానికి, రెడ్డిపల్లి గ్రామ జనసైనికులు, పల్లంపేట జనసేన సేవాదళ్ ఎన్నారై జనసేన నాయకులు అందరూ కలిపి 330000 రూపాయలు పుల్లంపేట మండల జనసేన నాయకులు మొదటి నుంచి ఈ విషయాన్ని సమన్వయ పరచిన కటికంమణి ద్వారా బాధితురాలకు



అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ జనసేన గుర్తుకు రావాలని మా అధ్యక్షులు వారు అన్న మాటలకు ఈ సహాయమే ఉదాహరణని పుల్లయ గణేష్ భార్య లలితకి అన్నివేళలా తోడుగా జనసేన పార్టీ ఉంటుందన్నారు. ప్రస్తుతం సోదరి ఆరోగ్యం పరిస్థితి బాగానే ఉందన్నారు. గణేష్ మాట్లాడుతూ తన భార్య ఆరోగ్య విషయంలో నాయకులు, జనసైనికులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన వారికి పేరు పేరునా రైల్వేకోడూరు నియోజక వర్గ జనసేన పార్టీ ద్వారా ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

# పాడి పరిశ్రమ కు పాడే కడుతున్న సీఎం జగన్

- 40 లక్షల పాడి రైతులకు నష్టం కలిగించేది అముల్ సంస్థ.
- అమూల్ సంస్థ లీటరు పాలకు 5 రూపాయలు ఎక్కువ కాదు 15 రూపాయలు తక్కువ చెల్లిస్తున్నారు.
- కృష్ణ మిల్క్ యూనియన్ దేశంలోనే అత్యధిక ధర పాడి రైతులకు చెల్లిస్తుంది.
- పాల రైతులకు స్వేచ్ఛ లేదా ? ఒత్తిడితో అమూల్ సంస్థకు అమ్మకం చేయాలా?
- ప్రభుత్వ అధికారులు అముల్ కు బ్రోకర్లా?
- కృష్ణ మిల్క్ యూనియన్ పాలు తల్లిపాలు లాంటివి అమూల్ డబ్బాపాలు లాంటివి.
- ఈ రాష్ట్రంలో సంపాదించిన లాభాలను గుజరాత్ లో రైతులకు పంపిణీ చేస్తే అది మంచి సంస్థ?
- మహిళా రైతుల కన్నీరు మంచిది కాదు.
- సహకార రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే అమూల్ సంస్థను ప్రోత్సహించడం
- రాష్ట్రంలో పాల రైతులంతా అమూల్ సంస్థను బహిష్కరించాలి




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి పరిశ్రమను ప్రభుత్వమే నిర్వీర్యం చేస్తున్నారని, రైతులకు తమ పాలును ఎవరికి, ఎంతకి అమ్మాలో జగన్ అనుమతి తీసుకోవాలా అని ? సీఎం జగన్ దుర్మార్గమైన పాలనకు ఇది నిదర్శనమని, 4వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో అమూల్ కు పెట్టుబడి ఎందుకని, రాష్ట్రంలో ఉన్న పాడి పరిశ్రమకు రాయతీలు కల్పించాలని, గుజరాత్ కు చెందిన సంస్థపై మాత్రం వరాలుఎందుకు కురిపిస్తారని, ఒక యూనిట్‌కు 3.70రూపాయలు రాయతీ ఎందుకు ఇచ్చారో జగన్ సమాధానం చెప్పాలని, అమూల్ అనేది సహకార రంగ సంస్థే అని విషయమైనా సీఎం జగన్‌కి తెలుసా అని? ఇక్కడ వచ్చే లాభాలతో గుజరాత్ లో వ్యాపారం చేసే సంస్థకు ఏపీ ప్రభుత్వం ఎందుకు సహకరిస్తుందని,ఏపీలో ఉన్న డైరీలు, రైతుల ఇబ్బందులను మాత్రం జగన్ కు పట్టవని, ఏ సహకార పాల డైరీతో పోల్చుకున్నా.. రైతులకు అమూల్ తక్కువే చెల్లిస్తుందని,తాజాగా కృష్ణాజిల్లాలో కూడా అమూల్ ను విస్తరింప చేసేందుకు అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దించారని, కొంతమంది రెవిన్యూ అధికారులు అమూల్ సంస్థకు బ్రోకర్ ఉద్యోగాలు చేస్తున్నారని,ఈ అంశంలో అసలు అధికారులకు సంబంధం ఏమిటో సమాధానం చెప్పాలని, అధికారులు అమూల్ కే పాలు పోయాలని, లేకుంటే పథకాల్లో కోతలు పెడతామని బెదిరించడం దుర్మార్గంమని, ముందు పాలు పోస్తే... 30వేల నిర్వహణ ఖర్చులు, 3లక్షలు గేదెల కొనుగోలుకు ఇస్తామని మాయ మాటలతో మోసం చేస్తున్నారని, లక్షా 50వేల కుటుంబాలు కృష్ణా మిల్క్ యూనియన్ పై ఆధారపడి ఉన్నారని,ఎంతో చరిత్ర కలిగిన ఈ డైరీని కూడా నాశనం చేయాలని జగన్ కంకణం కట్టుకున్నట్లుగా ఉందని, కృష్ణా మిల్క్ యూనియన్ కు 5 శాతం కన్నా వెన్న తక్కువ ఉన్న రైతుకు 45రూపాయలు చెల్లిస్తుందని,అమూల్, కృష్ణా మిల్క్ యూనియన్ రేట్ల మధ్య వ్యత్యాసం కూడా రైతులు గుర్తించాలని, అమూల్ డైరీ 70శాతం లాభాల్లో వాటా ఇస్తే... విజయ డైరీ 85శాతం లాభాలను రైతులకు అందిస్తుందని,రైతుల కష్టాన్ని కొల్లగొట్టే అమూల్‌ను ఎందుకు ప్రోత్సహిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని, అమూల్ సంస్థ తన లాభాలను గుజరాత్ లో పంచుతుందని.. ఇక్కడ ఎటువంటి ప్రయోజనం లేదని,కృష్ణా మిల్క్ యూనియన్ అయితే రైతులకు అందుబాటులో ఉంటుందని... కష్టం అయినా, నష్టం అయినా అండగా ఉంటుందని, రైతుల పిల్లల చదువులు, వివాహాలకు వివిధ రూపాలలో ఆర్థిక సాయాన్ని, కృష్ణా మిల్క్ యూనియన్ అందిస్తుందని, అమూల్ సంస్థ ఈ విధంగా ఎక్కడైనా చేస్తుందా అని.. ఆదుకుంటుందాఅని, సమాధానం చెప్పాలని, కృష్ణ మిల్క్ యూనియన్ పాలు తల్లిపాలు లాంటివి అమూల్ డబ్బాపాలు లాంటివి అటువంటి పాలు మనకు వద్ద అని, జగన్ కక్ష కట్టి.. ఏపీలో సహకార రంగాన్ని దెబ్బ తీయడం మంచిది కాదని, సహకార రంగంలో ఉన్న డిపాజిట్లను కూడా ఇతర రంగాలకు మళ్లించే హక్కు ప్రభుత్వానికి లేదని, ప్రభుత్వం దగ్గర డబ్బులు డిపాజిట్లు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, ఈ డబ్బులన్నీ అమూల్ కు పంపేలా కుట్రలు చేస్తున్నారని, రైతుల డబ్బుతో.. రైతులనే దెబ్బ తీసేలా జగన్ సర్కార్ ప్రయత్నిస్తుందని, రైతులకు మేలు చేస్తున్న మన డైరీలను మనమే అభివృద్ధి చేసుకునేలా ప్రభుత్వం సహకరించాలని, జగన్‌కి చిత్తశుద్ధి ఉంటే సహకార రంగంలో మూతబడిన డైరీ ఫాంలను తెరిపించాలని, జగన్ వాటికి ప్రోత్సహకాలు అందించి పది మందికి పని కల్పించాలని, రాష్ట్రంలో పాల రైతులంతా అమూల్ సంస్థను బహిష్కరించాలని,రాజకీయ కక్షల కోసం రైతులను బలి చేస్తే.. ప్రజలే జగన్ కు తగిన బుద్ధి చెబుతారని మహేష్ అన్నారు. అవినీతి మంత్రి వెల్లంపల్లిని బర్తరఫ్ చేయడం ద్వారా జగన్ ప్రజలకు తన పుట్టిన రోజు కానుక ఇవ్వాలి. ప్రభుత్వ స్థలాలను కొట్టేసేందుకు వైసీపీ నేతలు అనేక కుట్రలు చేస్తున్నారని, అవినీతి మంత్రి వెల్లంపల్లిని బర్తరఫ్ చేయడం ద్వారా జగన్ ప్రజలకు తన పుట్టిన రోజు కానుక ఇవ్వాలని, మంత్రి శ్రీనివాస్, వైసీపీ నాయకుల అక్రమాలకు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు సహకరిస్తున్నారని,సితార సెంటర్ వద్ద పార్కుజోనే స్థలాన్ని ఆక్రమించేందుకు రంగం సిద్దం చేశారని, ఐదు వేల గజాలను ప్రైవేటు పరం చేసేందుకు కౌన్సిల్ లో తీర్మానం పెట్టారని, అన్యాయంగా ప్రతిపాదన పెడితే.. అధికారులు అడ్డుకోవద్దా అని, కార్పోరేషన్ కు ఒక్క పైసా చెల్లించకుండానే కౌన్సిల్ లో ఏ విధంగా అమోధించారో అధికారులు సమాధానం చెప్పాలని ,మాస్టర్ ప్లాన్ ను మార్చే అధికారం మీకు ఉందా అని? మున్సిపల్ కమిషనర్ దీనిపై సమాధానం చెప్పాలని, మంత్రి వెల్లంపల్లి ఒత్తిడితో.. రిపోర్టులు కూడా అన్యాయంగా తారుమారు చేస్తున్నారని, నిజమైన సర్వే రిపోర్టులు బయట పెట్టి.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని,పార్కు జోన్ లో ఉన్న స్థలాన్ని నిమ్మల ఏసురామయ్య పేరుతో రిజిస్టర్ చేస్తారని, డబ్బులు తీసుకుని ఇష్టం వచ్చినట్లుగా యన్.ఓ.సి లు ఇచ్చేస్తారఅని,స్థానిక కార్పోరేటర్ కు సంబంధం లేకుండా.. మీకు మీరే నిర్ణయాలు తీసు కుంటారని, అడిగినంత డబ్బులు ఇస్తే చాలా.. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేసేస్తారని,మంత్రి వెల్లంపల్లి అవినీతి దాహానికి ఈ సంఘటన ఓ నిదర్శ నమని, కౌన్సిల్ లో దగ్గర కూర్చుని మరీ వెల్లంపల్లి ఈ తంతు నడిపారని, దొంగ డాక్యుమెంట్లను ఏరివేసి.. దొంగలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్‌పై ఉందని,25కోట్ల రూపా యల విలువ చేసే భూమిపై పూర్తి స్తాయిలో విచారణ చేయాలనీ, జగన్‌కి గాంధారికి మించి కళ్లకు గంతలు కట్టుకుని పాలన చేస్తున్నారని, వైసీపీ నేతల అవినీతి, అరాచకాలు జగన్‌కి కనిపించట్లేదఅని, ఇతర పత్రికలలో రాస్తే ఎల్లో మీడియా అంటూ తప్పుకుంటున్నారని, మరి సాక్షి మీడియాలో వచ్చిన అవినీతి కథనాల మీద అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని, పశ్చిమ నియోజకవర్గంలో అమ్మవారి గిరి ప్రదక్షణ చేసే సామాన్య భక్తులు రాళ్ళపై నడుస్తుంటే..

డబ్బులు కాజేసిన నేతలు కియా కారుల్లో తిరుగుతున్నారని, జగన్ వీటిపై స్పందించి అవినీతి మంత్రి వెల్లంపల్లిని బర్తరఫ్ చేయాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడలేని అధికారులు కూడా కోర్టు ముందు దోషులుగా నిలబడే రోజు వస్తుందని.. గుర్తుపెట్టుకోవాలని మహేష్ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ అభ్యర్థి షేక్ షర్మిల, బొమ్ము గోవింద లక్ష్మి, అమ్మవారి ధార్మిక మండలి సభ్యులు కూర్మా రావు పాల్గొన్నారు

## సెమీ క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ, (జనస్వరం) :** 55వ డివిజన్‌లో సీఎస్ఐ చర్చి, వించిపేటలో సోమీ. గోవింద్, డాక్టర్ శ్రీనివాస్ మరియు నూనె సోమశేఖరు ఆధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది. సీఎస్ఐ చర్చి పాస్టర్ కరుణానిధిచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని 200 మంది మహిళలకు చీరలను బహుకరించారు. మహేష్ మాట్లాడుతూ క్రైస్తవం అంటే ఒక మతం కాదని సన్మార్గంలో నడిచే ఒక జీవన విధానమని, ఏసుక్రీస్తు చూపిన మంచిమార్గమని, ఆ మార్గాన్ని అనుసరిస్తూ అందరూ మంచి నడవడిక కలిగి ఉండాలని, దేవునికి దగ్గరవ్వాలంటే పాపం చేయకూడదని పాపం చేస్తే దేవునికి మనకు దూరం పెరుగుతుందని, తెలియని అగాధం ఏర్పడుతుందని, క్రీస్తు దీవెనలతో అందరు సుఖ సంతోషలతో ఆయురారోగ్యములతో జీవించాలని ఆకాంక్షిస్తున్నానని, తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రముఖ న్యాయవాది పిళ్ళా శ్రీను, పోతిన సాంబా, అమన్, సిటీ కమిటీ సభ్యులు మోబిన, ఆకా రపు విజయ కుమారి, కొర్రగంజి వెంకటరమణ, నరేష్, వెన్న శివ శంకర్, గరే మురళి, రెడ్డిపల్లి గంగా ధర్, బిసి విజయవాడ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, ఝాన్సీ పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl